
Title Code:T/TG/2024/0625/0392/884
వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
శుక్రవారం,
ఆగస్టు 29, 2025

# Special



## అమెరికాలో తెలుగువారికి ఆపన్నహస్తం

# సేవే ఊపిరిగా వెంకట్ పెద్ది

### రెండు దశాబ్దాలుగా తెలుగు కమ్యూనిటీకి అండగా నిలుస్తున్న అంకితభావం

**మా తండ్రి వెంకట్ నర్సయ్య జీవితమే నాకు స్ఫూర్తి...**

"నేను ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో పని చేస్తున్నా, నా మనసు మాత్రం ఎప్పుడూ ప్రజల దగ్గరే ఉంటుంది. నాలుగు దశాబ్దాలపాటు పట్వారీగా పని చేసి, ప్రతి ఇంటికీ అండగా లిచిన మా తండ్రి వెంకట్ నర్సయ్య జీవితమే నాకు స్ఫూర్తి. సేవే శాశ్వతం అన్నది ఆయన నుంచే నేర్చుకు న్నాను. కరోనా సమయంలో మనవాళ్లు పడిన కష్టాలు కళ్లారా చూశాను. వారికి అండగా నిలవడం నా బాధ్యతగా భావించాను. కమ్యూనిటీ అంటే ఒక సంస్థ కాదు, అదొక పెద్ద కుటుంబం. మన తెలుగు వారంతా ఒకరికొకరు తోడుగా ఉంటే మన బలం ఎంతో పెరుగుతుంది. ఇదే నా ప్రయాణం

**- వెంకట్ పెద్ది**

- ఐటీ రంగంలో ఉన్నత స్థాయికి ఎదుగుతూనే, సమాజ సేవలో చెరగని ముద్ర
- ఆటా , గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ వంటి అనేక సంస్థల్లో కీలక నాయకత్వ పాత్ర
- కరోనా సంక్షోభంలో వేలాది మందికి అండగా.. కాన్సులర్ సేవలతో ప్రజలకు చేరువ
- భారతీయ విద్యార్థులకు మార్గదర్శనం.. స్వగ్రామంలో సేవా కార్యక్రమాలతో ఆదర్శప్రాయం

**వాయిస్ టుడే ,హైదరాబాద్**



వృత్తిరీత్యా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూనే, ప్రవృత్తిగా సమాజ సేవకే జీవితాన్నీ అంకితం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి వెంకట్ పెద్ది (వెంకటేశ్వరరావు పెద్ది). గత రెండు దశాబ్దాలుగా అమెరికాలోని తెలుగు కమ్యూనిటీకి పెద్ద దిక్కుగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఐటీ రంగంలో ఉన్నత స్థాయికి ఎదుగుతూనే, సమాజ సేవలో చెరగని ముద్ర. ఆటా (ఏటీఏ ), గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ వంటి అనేక సంస్థల్లో కీలక నాయకత్వ పాత్ర.కరోనా సంక్షోభంలో వేలాది మందికి అండగా నిలిచి, కాన్సులర్ సేవలతో ప్రజలకు చేరువ. భారతీయ విద్యార్థులకు మార్గదర్శనం, స్వగ్రామంలో సేవా కార్యక్రమాలతో ఆదర్శప్రాయం.తన అలుపెరుగని కృషితో, నిస్వార్థ సేవతో తెలుగు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్నీ సంపాదించుకున్నారు.

**ఉన్నత విద్యాభ్యాసం.. విజయవంతమైన కెరీర్**

హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన వెంకట్ పెద్ది, పూణె విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ, కంప్యూటర్స్‌లో పీజీ డిప్లొమా పూర్తిచేశారు. 1997లో అమెరికాకు వలస వెళ్లి కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. దాదాపు 30 ఏళ్లుగా ఐటీ రంగంలో సేవలందిస్తున్న ఆయన, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కైజర్ పర్మనెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉన్నత పదవులు నిర్వహించారు. 2006 నుంచి లాస్ ఏంజిల్స్ సుపీరియర్ కోర్టులో ఐటీ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తూ, తన సాంకేతిక నైపుణ్యంతో అనేక ప్రాజెక్టులను విజయవంతంగా నడిపిస్తున్నారు.

**కమ్యూనిటీ సేవలో చెరగని ముద్ర**

వృత్తిగత బాధ్యతలతో పాటు, సమాజ సేవను కూడా తన విధిగా భావించే వెంకట్ పెద్ది అనేక భారతీయ, తెలుగు సంఘాలలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ)లో ప్రస్తుత కాన్సులేట్ చైర్‌గా భారత కాన్సులేట్‌తో సమన్వయం చేస్తూ వీసాలు, ఓసీఐ వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ (జీఎంఏ)





వ్యవస్థాపక సభ్యుడిగా, ప్రస్తుత అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. లాస్ ఏంజిల్స్ ప్రాంతీయ సమన్వయకర్త, గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ పీపుల్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్, లోకల్ చాప్టర్ ప్రెసిడెంట్, కౌంటీ ఆఫ్ లాస్ ఏంజిల్స్ ఇండియన్ అమెరికన్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, లాస్ ఏంజిల్స్ తెలుగు అసోసియేషన్ , గత డైరెక్టర్ల బోర్డు సభ్యుడు , ఇంటియన్ అమెరికన్ సోషల్ సర్వీసెస్ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ కార్యదర్శి గా కమ్యూనిటీ బలోపేతానికి విశేష కృషి చేశారు.

**సంక్షోభంలో సారథి**

కోవిడ్-19 మహమ్మారి ప్రపంచాన్నీ అతలాకుతలం చేసిన సమయంలో వెంకట్ పెద్ది తన సేవా హృదయాన్నీ చాటుకున్నారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాలనిర్వహణ, టీకా డ్రైవ్‌ల ఏర్పాటు, అత్యవసర వీసాల మంజూరులో సహాయం అందించారు. హైదరాబాద్‌తో పాటు అనేక గ్రామీణ ప్రాంతాల్లో మాస్కులు, ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేసి వేలాది మంది ప్రాణాలను కాపాడటంలో పాలుపంచుకున్నారు. ఇటీవల ఆయన ఆధ్వర్యంలో లాస్ ఏంజిల్స్‌లోనిర్వహించిన కాన్సులర్ క్యాంపు ద్వారా 350 మందికి పైగా భారతీయులు తమ వీసా, ఓసీఐ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారు.

**యువతకు మార్గదర్శనం.. జన్మభూమికి సేవ**

భారత్ నుంచి అమెరికాకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థులకు వెంకట్ పెద్ది అండగానిలుస్తున్నారు. వారికి విమానాశ్రయం నుంచి వసతి కల్పించడం, చదువు పూర్తయ్యే వరకు మార్గనిర్దేశం చేయడం, ఉద్యోగావకాశాలు చూపించడం వంటి సేవలను నిరంతరంగా అందిస్తున్నారు. మరోవైపు, తన స్వస్థలం జీడిమెట్లతో పాటు పలు గ్రామాలను దత్తత తీసుకొని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, అనాథ పిల్లలకు మద్దతు అందిస్తూ జన్మభూమి రుణం తీర్చుకుంటూన్నారు.వెంకట్ పెద్ది సేవలకు ఆయన కుటుంబం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తోంది. ఆయన భార్య కవిత పెద్ది గృహిణి కాగా, కు మార్తె డాక్టర్ కాంక్ష పెద్ది వైద్యురాలిగా,అల్లుడు డాక్టర్ అమర్ న్యూరాలజిస్ట్ గా, కుమారుడు కుశాల్ పెద్ది ఐటీ కన్సల్టెన్సీ నిర్వాహకుడిగా స్థిరపడ్డారు. తండ్రి నుంచి సేవాభావాన్నీ పుణికిపుచ్చుకొని , అమెరికా గడ్డపై తెలుగు కమ్యూనిటీకి వారధిగా నిలుస్తున్న వెంకట్ పెద్ది ప్రస్థానం ఎందరికో ఆదర్శం .